RNI No: TELTEL/2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు 8 | లింగబత్తిని కృష్ణ సీఎండీ & ఎడిటర్ 9701923260
సంపుటి: 4 సంచిక:109 | ఏప్రిల్ 15, 2026 | వెల: రూ.3-00

## ఛత్తీస్‌గఢ్ వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు

**9 మంది మృతి**

30 మందికి పైగా గాయాలు 2లో



బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా జాగృతి అధినేత్రి యాక్షన్ ప్లాన్

## సామాజిక న్యాయం..

# బీసీ అస్తిత్వం!!

### ఇవే.. కవిత కొత్త పార్టీకి ఆయుధాలు

- వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడే ఏకైక శక్తిగా ముందుకు
- తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర కోసం ప్రణాళిక
- పూలే ఆశయాలను ఊపిరిగా చేసుకుని అడుగులు
- చట్టసభల్లో బీసీ మహిళలకు ప్రత్యేక ఉప కోటా కోసం పోరాటం
- ఢిల్లీ వేదికగా సమర శంఖం పూరించనున్న కవిత
- రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పడం ఖాయమంటున్న విశ్లేషకులు

2లో

వేద న్యూస్, ఎల్.కే (ప్రత్యేక ప్రతినిధి)

తెలంగాణ రాజకీయాల్లో మరో భారీ సంచలనానికి తెరలేవబోతోందా? ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ పంథాను పూర్తిగా మార్చుకోబోతున్నారా? అంటే అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. 'బీసీ రాజ్యాధికారం - సామాజిక న్యాయం' అనే నినాదంతో ఆమె ఒక సరికొత్త యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. చట్టసభల్లో బీసీ మహిళలకు ఉపకోటా కోసం కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా ఉద్యమిస్తామని ప్రకటించిన కవిత, ఇప్పుడు అదే అజెండాతో ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో, గ్రామగ్రామాన జాగృతి కేడర్‌ను సమాయత్తం చేస్తూ.. 2028 ఎన్నికలే లక్ష్యంగా ఆమె సాగించబోయే ఈ పోరాటం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించబోతోందంటున్నారు రాజకీయ విశ్లేషకులు..

## లోక్‌సభ సీట్లు 850కు పెంపు?



- పునర్విభజన బిల్లుపై కేంద్రం సిద్ధం
- రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్ల పెంపు ప్రతిపాదన
- 2029 ఎన్నికల నుంచి అమలు దిశగా చర్చలు

2లో

## మహిళా రిజర్వేషన్లు.. డీలిమిటేషన్ పై సీఎం చెప్పేవన్నీ అబద్ధాలే..

బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు 2లో

## నియోజకవర్గాల పెంపుతో దక్షిణాదికి అన్యాయం



- ఎస్సీ, ఎస్టీ, మహిళల సీట్లు తగ్గే ప్రమాదం ఉంది
- మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది కోటాపై దెబ్బ
- రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం.. మేధావులు ఆలోచించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన

వేద న్యూస్, హైదరాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొరేటా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ పాటించి అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించేలా ఈ నిర్ణయం ఉందని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ మరియు

మిగతా 2వ పేజీలో

## డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది



### ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు కాలేదు

- విద్యార్థుల సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి
- సామాజిక న్యాయం విషయంలో కాంగ్రెస్ వైఫల్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వేద న్యూస్, హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి తెలియజేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల

మిగతా 2వ పేజీలో

వేద న్యూస్

బుధవారం | ఏప్రిల్ 15, 2026

ఛత్తీస్‌గఢ్ వేదాంత పవర్ ప్లాంట్‌లో

# భారీ పేలుడు

## 9 మంది కార్మికుల మృతి

30 మందికి పైగా గాయాలు

మరికొందరు చిక్కుకున్న అనుమానం

రక్షణ చర్యలు ముమ్మరం



**వేద న్యూస్, నేషనల్ డెస్క్**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని శక్తి జిల్లాలో భారీ విషాద ఘటన చోటుచేసుకుంది. సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో బాయిలర్ ట్యూబ్ పేలడంతో 9 మంది కార్మికులు మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన మధ్యాహ్న సమయంలో కార్మికులు విధుల్లో ఉండగా సంభవించింది. బాయిలర్‌లో సాంకేతిక వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా భారీ పేలుడు చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో అక్కడే పలువురు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తర్వాత కార్మికులు ప్లాంట్ నుంచి బయటకు పరుగులు తీసే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో మరికొందరు గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరికొందరు కార్మికులు ప్లాంట్ లోపల చిక్కుకుని ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారిని రక్షించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఘటన స్థలంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. బాధిత కుటుంబాలకు అధికారులు సాంత్వన తెలిపారు.

# డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది

**మొదటి పేజీ తరువాయి**

చంద్రశేఖర్ రావు ప్రారంభించిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు విదేశాల్లో చదివే అవకాశం పొందారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన నిధులను ఇప్పటికీ విడుదల చేయలేదని ఆరోపించారు. ఏడు వేల మంది విద్యార్థులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతుందని విమర్శించారు. సామాజిక న్యాయం విషయంలో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లోకి వెళ్లి నిజాలు తెలియజేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

## నియోజకవర్గాల పెంపుతో

# దక్షిణాదికి అన్యాయం

**మొదటి పేజీ తరువాయి**

మహిళల రిజర్వుడు సీట్ల సంఖ్య తగ్గి ఆ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టడం ద్వారా కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని రేవంత్ రెడ్డి గారు విమర్శించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, అయితే దాని ముసుగులో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడం సరికాదని అన్నారు. 'దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామని చెప్పడం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుంది. ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారు?' అని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యమన్న అంబేద్కర్ ఆశయాలకు విఘాతం కలుగుతున్న తరుణంలో దళితులు, మేధావులు ఈ అంశంపై గంభీరంగా ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని, ఇప్పటికే ఎస్సీ ఉపకులాల వర్గీకరణ మరియు కులగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ఇందుకోసం గద్దరన్న, అందెశ్రీ వంటి కళాకారులు తమ పాటలతో ప్రజల్లో చైతన్యం నింపారని స్మరించుకున్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే తమ ప్రజా ప్రభుత్వంలోనే దళిత, గిరిజన, మైనారిటీలకు మంత్రి పదవుల నుంచి అధికారుల నియామకాల వరకు అత్యున్నత ప్రాధాన్యత లభించిందని ఆయన ఉదాహరణలతో వివరించారు. సామాజిక అంతరాలను తొలగించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య ఒక్కటే అన్ని సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుందని అంబేద్కర్ బలంగా విశ్వసించారని, ఆ మార్గంలోనే తమ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. ఇటీవల భర్తీ చేసిన 67 వేల ప్రభుత్వ ఉద్యోగాల్లో 87 శాతం ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీలకే దక్కాయని వెల్లడించారు. అలాగే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో మెజారిటీ ఇళ్లు దళితులకే కేటాయించామని, సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల కోసం రాజీవ్ గాంధీ అభయహస్తం కింద ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి రెండు కళ్లలాంటి వారని, వారి ఆలోచనలే 'ప్రజాపాలన'కు దిక్సూచి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు గత ప్రభుత్వ అప్పులు మరియు తప్పులను సరిదిద్దుతూనే, మరోవైపు అన్ని వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రజల కోసం అందిస్తున్న ఈ ప్రజాపాలనను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని ఈ సభ ద్వారా సందేశమిచ్చారు.

## సామాజిక న్యాయం..

# బీసీ అస్తిత్వం!!

- బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా జాగృతి అధినేత్రి యాక్షన్ ప్లాన్
- వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడే ఏకైక శక్తిగా ముందుకు
- తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర కోసం ప్రణాళిక
- పూలే ఆశయాలను ఊపిరిగా చేసుకుని అడుగులు
- చట్టసభల్లో బీసీ మహిళలకు ప్రత్యేక ఉప కోటా కోసం పోరాటం
- ఢిల్లీ వేదికగా సమర శంఖం పూరించనున్న కవిత
- రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పడం ఖాయమంటున్న విశ్లేషకులు




**వేద న్యూస్, ఎల్.కే (ప్రత్యేక ప్రతినిధి)**

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఒక కీలక పరిణామం దిశగా అడుగులు వేస్తోంది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ప్రధాన పార్టీల సమీకరణాలను తలకిందులు చేస్తూ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎత్తుకున్న 'బీసీ నినాదం' ఇప్పుడు సరికొత్త చర్చకు దారి తీస్తోంది. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆమె రూపొందించిన 'యాక్షన్ ప్లాన్' చూస్తుంటే, ఆమె ఒక బలమైన సామాజిక-రాజకీయ శక్తిగా ఎదిగేందుకు సిద్ధమయ్యారని స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే ఆమె ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్న నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ పార్టీకి 'బీసీ అస్తిత్వం', 'సామాజిక న్యాయం' అనేవి రెండు కళ్లుగా ఉండబోతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

### పూలే స్ఫూర్తితో సామాజిక విప్లవానికి నాంది

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా కవిత చేసిన ప్రసంగం ఒక సామాజిక మ్యానిఫెస్టోను తలపించింది. 'పూలే మళ్లీ పుట్టారా అన్నట్లుగా తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుంది' అని ఆమె ప్రకటించడం వెనుక లోతైన రాజకీయ వ్యూహం దాగి ఉంది. సమాజంలో మార్పు రావాలంటే అది మన నుంచే మొదలవ్వాలని, పూలే ఎదుర్కొన్న అవమానాలు మరియు కష్టాలను గుర్తు చేస్తూ సామాజిక న్యాయం కోసం చేపట్టే బాట ముళ్లబాట అయినా సరే వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు బీసీ వర్గాల్లో ఒక రకమైన చైతన్యాన్ని రగిలించాయి. కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూడబడుతున్న బీసీలను, ఇప్పుడు రాజ్యాధికారం దిశగా నడిపించే ఒక నాయకురాలిగా ఆమె తనను తాను ఆవిష్కరించుకుంటున్నారు.

### బీసీ మహిళా ఉప కోటా..

కవిత ప్రస్తుతం చేస్తున్న పోరాటంలో అత్యంత కీలకమైన అంశం చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు. అయితే, ఆమె డిమాండ్ కేవలం మహిళా రిజర్వేషన్లకే పరిమితం కాలేదు. మహిళా కోటాలో బీసీ మహిళలకు ఖచ్చితంగా ఉప కోటా కల్పించాలని ఆమె గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో పార్లమెంట్‌లో జరగనున్న చర్చను ఆమె ఒక చారిత్రక అవకాశంగా భావిస్తున్నారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, దేశ రాజధాని ఢిల్లీ వేదికగా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు ఆమె తన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నారు. 'అధికారంలో వాటా – అభివృద్ధిలో వాటా' అనే నినాదం ద్వారా బీసీల రాజకీయ అస్తిత్వాన్ని కాపాడడమే తన ప్రథమ కర్తవ్యమని ఆమె చాటి చెబుతున్నారు.

### కులగణన.. బీసీల భవిష్యత్తుకు కీలక మలుపు

దేశవ్యాప్తంగా కులగణన జరగాలనేది కవిత మరో ప్రధాన డిమాండ్. బీసీల నిజమైన జనాభా లెక్కలు బయటకు వస్తేనే, రిజర్వేషన్ల పంపిణీలో వారికి న్యాయం జరుగుతుందని ఆమె బలంగా నమ్ముతున్నారు. ఈ డేటా ఆధారంగానే విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ రంగాల్లో బీసీలకు సముచిత వాటా దక్కుతుందని ఆమె వాదిస్తున్నారు. మండల్ కమిషన్ సిఫారసుల తర్వాత మళ్లీ అంతటి స్థాయిలో బీసీ హక్కులపై చర్చ జరగాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ దిశగా తెలంగాణ జాగృతి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ కులగణన నినాదమే ఆమె స్థాపించబోయే కొత్త పార్టీకి వెన్నెముకగా మారే అవకాశం ఉంది.

### పాలకుల నిర్లక్ష్యంపై నిరసన

కేవలం హక్కుల కోసమే కాకుండా, బీసీల ఆత్మగౌరవ ప్రతీకల పట్ల ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న ఉదాసీనతను కూడా కవిత తీవ్రంగా ఎండగడుతున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని ఆమె ఒక సామాజిక అవమానంగా పరిగణిస్తున్నారు. ట్యాంక్ బండ్ వద్ద విగ్రహం పెడతామని చెప్పడం పాక్షిక విజయం మాత్రమేనని, అసెంబ్లీలో విగ్రహం పెట్టే వరకు పోరాటం ఆగదని ఆమె హెచ్చరించారు. అంబేద్కర్ జయంతి నాటికైనా విగ్రహాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ వర్గాల్లో ఉన్న అసంతృప్తిని ఉద్యమ రూపంలోకి మలిచేందుకు ఆమె సిద్ధమయ్యారు. గౌరవం లేని చోట హక్కులు ఉండవనే భావనను ఆమె గ్రామగ్రామాన తీసుకెళ్తున్నారు.

### 2028 లక్ష్యంగా అడుగులు..

తెలంగాణలో బీసీలు అత్యంత బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నప్పటికీ, కీలక పదవుల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉందనేది జగమెరిగిన సత్యం. ఈ అంతరాన్ని పూడ్చేందుకు ఒక ప్రత్యేక రాజకీయ వేదిక అవసరమని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ జాగృతి ద్వారా చేస్తున్న సామాజిక సేవలను రాజకీయ శక్తిగా మార్చి, 2028 ఎన్నికల నాటికి ఒక బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగడమే ఆమె లక్ష్యం. ఆమె ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీ ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోరుకునే అన్ని వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలవబోతోంది. ఇతర ప్రధాన పార్టీలు కూడా ఇప్పుడు కవిత 'బీసీ కార్డు'కు ఎలా సమాధానం చెప్పాలో తెలియక తలమునకలవుతున్నాయి.

## మహిళా రిజర్వేషన్లు.. డీలిమిటేషన్ పై

# సీఎం చెప్పేవన్నీ అబద్ధాలే

- వాస్తవాలను వక్రీకరిస్తున్నా డు
- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది
- కాంగ్రెస్ పార్టీకి మట్లాడే నైతిక హక్కు లేదు
- కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

**వేద న్యూస్, హైదరాబాద్**

రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు అసత్యాలతో నిండివున్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి నైతిక హక్కు లేదని రామచందర్ రావు విమర్శించారు. దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ మహిళా సాధికారతకు అవసరమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కీలక నిర్ణయాలను వాయిదా వేసిందని ఆరోపించారు. యూపీఏ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వలేదన్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఆ బిల్లుకు బీజేపీ, ఎన్డీయే పక్షాలు మద్దతు ఇచ్చాయని, కాంగ్రెస్ మిత్రపక్షాలే దాన్ని అడ్డుకున్నాయని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం విషయంపై సీఎం వ్యాఖ్యలు అవాస్తవమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి దక్షిణాది నేతలు ఉన్నారని గుర్తుచేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ పార్టీ అవసరంలేని భయాందోళనలు సృష్టిస్తోందని అన్నారు. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనలు రాకముందే ప్రజల్లో అనుమానాలు కలిగించడం సరైంది కాదని పేర్కొన్నారు. జీఎస్డీపీతో పునర్విభజనను ముడిపెట్టడం అనవసరమని అభిప్రాయపడ్డారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ చరిత్రను కూడా ఆయన ప్రస్తావించారు. అంబేద్కర్‌ను గతంలో కాంగ్రెస్ అవమానించిందని ఆరోపించారు. మహిళా సాధికారత, సామాజిక న్యాయం అంశాలపై కాంగ్రెస్ మాట్లాడే అర్హత లేదని, అది కేవలం అవకాశవాద రాజకీయాలకు మాత్రమే పరిమితమైందని రామచందర్ రావు విమర్శించారు.



## లోక్‌సభ సీట్లు

# 850కు పెంపు?

- పునర్విభజన బిల్లుపై కేంద్రం సిద్ధం
- రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్ల పెంపు ప్రతిపాదన
- 2029 ఎన్నికల నుంచి అమలు దిశగా చర్యలు

**వేద న్యూస్, నేషనల్ డెస్క్**

దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే నియోజకవర్గాల పునర్విభజన బిల్లు త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ బిల్లు ప్రకారం ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లు 850కు పెరిగే అవకాశముందని సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16న పునర్విభజన బిల్లుతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఎంపీలకు ఇప్పటికే సమాచారం అందించి, బిల్లుల ప్రతులను పంపినట్లు తెలుస్తోంది. పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో సుమారు 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 సీట్లు ఉండేలా పెంపు జరగవచ్చని అంచనా ఉంది. ఈ మార్పులతో లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య గణనీయంగా పెరగనుంది. బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు ప్రక్రియను వేగవంతం చేయనుంది. ఈ మార్పులను 2029 సాధారణ ఎన్నికల నాటికి అమలు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. సీట్ల పెంపుతో పాటు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరిగే అవకాశం ఉంది. తాజా జనగణన ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను సుమారు 50 శాతం వరకు పెంచే ప్రతిపాదన ఉందని సమాచారం. ఈ నిర్ణయం అమలైతే దేశ రాజకీయ సమీకరణల్లో గణనీయ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

వేద న్యూస్

బుధవారం ఏప్రిల్ 15, 2026

# 20 నుంచి ప్రసంగి స్టూడియోలో సమ్మర్ క్యాంపు షురూ

**వేద న్యూస్, జమ్మికుంట:**

వేదిక ఏదైనా అక్కడ జమ్మికుంట ఖ్యాతిని నిలబెట్టే దిశగా ప్రసంగి డ్యాన్స్ స్టూడియోను డ్యాన్స్ మాస్టర్స్, డైరెక్టర్ తీర్చిదిద్దుతుండటంతో సదరు స్టూడియో విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సంపాదిస్తున్నారు. దీంతో జమ్మికుంట పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట ఖ్యాతి నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ స్టూడియోలో ఈ నెల 20 నుంచి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు డ్యాన్స్ స్టూడియో డైరెక్టర్ ఎన్.శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు సదరు స్టూడియోలో లేదా 9573551643,9573831643 నంబర్లలో సంప్రదించొచ్చని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతుడు అయిన ప్రసంగి సారథ్యంలో స్టూడియో మరింత ముందుకు సాగుతున్నదని, ప్రసంగి డ్యాన్స్ స్టూడియోలో జాయిన్ అయిన ప్రతీ ఒక్కరినీ డ్యాన్స్ మాస్టర్లు మానిటర్ చేస్తూ.., టీమ్ పరంగానే కాక






ఇండివిద్యువల్‌గానూ ప్రతీ ఒక్కరు ఎక్సెల్ అయ్యేలా శ్రద్ధ కనబరుస్తున్నారని స్టూడెంట్స్ పలువురు చెబుతున్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపడమే త న టార్గెట్ అని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో సారథి ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ ప్రసంగి వెల్లడించారు. జమ్మికుంట పట్టణ, మండల, పరిసర, సమీప ప్రాంతాల్లోని కళాకారులను ప్రోత్సహించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ఆర్టిస్టులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు కరీంనగర్, వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నదని,. అలా కాకుండా వారికి సమీపంలోని జమ్మికుంటలో ఉంటూ.. వారినిప్రోత్సహిస్తూ.. వారిలో ధైర్యం, ఆత్మ విశ్వాసాన్ని నిండుగా, మెండుగా నింపుతూ.. వారిని వారి లక్ష్యం వైపు ముందుకు నడిపించడమే తన టార్గెట్ అని వివరించారు. పిల్లలకు వారి చదువుల విషయంలోనూ సరైన మార్గనిర్దేశనం చేస్తానని, విద్యార్థుల నడత, నడక సన్మార్గంలో ఉండేలా తన వంతు సూచనలు, సలహాలు ఇస్తానని, ముఖ్యంగా చిన్నారులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పిస్తానని, అమ్మాయిలను అనుకోని పరిస్థితులు ఏవి ఎదురైనా తట్టుకుని నిలబడగలిగే శక్తిమంతులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రసంగి చెప్పారు. విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో 'ఆత్మహత్య' అనేఆలోచన రాకుండా.. వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తానని ప్రసంగి వెల్లడించారు.

## సిరిసేడు జీపీకి "అంబేద్కర్ సచివాలయం" గానామకరణం చేయండి

- 1వ వార్డు సభ్యుడు కోడెం మహిపాల్
- గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ , కార్యదర్శి కి వినతి



**వేద న్యూస్, ఇల్లందకుంట:**

ఇల్లందకుంట మండల పరిధిలోని సిరిసేడు జీపీకి "అంబేద్కర్ సచివాలయం"గా నామకరణం చేయాలని 1వ వార్డు సభ్యుడు కోడెం మహిపాల్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ , కార్యదర్శి కి వినతి పత్రం సమర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత అంబేద్కర్ పేరుని గ్రామ పంచాయతీ ఆఫీసు కు పెట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో వార్డు సభ్యులు మహిపాల్, రెడ్డి సారంగం తదితరులున్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు

- చొప్పదండి గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**వేద న్యూస్, చొప్పదండి:**



చొప్పదండి పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె సాయి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల్లో మంచి మార్కు లు సాధించిన గౌడ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. బుర్ర అర్చన, మంద శివాని, జాగిరి బిందు, జాగిరి పూజ, పేరుమండ్ల విజయ్ కుమార్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైస్ చైర్‌పర్సన్ పేరుమండ్ల మానస గంగయ్య గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్‌లు విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, పూదరి మధు, బోడిగె శ్రీనివాస్, బోడిగె గంగరాజు, బుర్ర హరీష్, బొడిగె అనిల్, బుర్ర రవి, జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

- విలాసాగర్‌లో విగ్రహానికి నివాళులు
- సర్పంచ్ ఆధ్వర్యంలో పాల్గొన్న నేతలు

**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో పాలకవర్గం, అంబేద్కర్ సంఘం సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనలు కేవలం ఒక కులానికి లేదా వర్గానికి పరిమితం కాకుండా, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ, వార్డు సభ్యులు



దమ్మ వెంకటరమణ, పోలె శేఖర్, జోగు శంకర్, సుంకపాక హేమలత అనిల్, కొంకటి సతీష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, కళ్లేపెల్లి సతీష్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య, గౌరవ అధ్యక్షులు సుంకపాక ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర కులసంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# పలువేల్పులలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేద న్యూస్, హనుమకొండ :**



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పలువెల్పుల గ్రామంలోని జై భీమ్ యూత్ ఆర్గనైజర్ అలువాల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, అలాగే కాంటెస్ట్ కార్పొరేటర్ డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ . అలాగే యువత పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించి తాను చేసినటువంటి సేవలను త్యాగాన్ని తెలియజేసినారు. గ్రామ గ్రామాన విస్తరిస్తున్న అంబేద్కర్ సంఘాలు.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ,డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ లు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.దళితులపై ఉన్న వివక్షను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఇతరులు ఎదుర్కోకూడదనే సంకల్పంతో అణగారిన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు.యువతకు అంబేద్కర్ మార్గములో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా,సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ రోజును (భీమ్ జయంతి అని కూడా పిలుస్తారు) దేశవ్యాప్తంగా సెలవుదినంగా పాటిస్తారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ పలువెల్పుల గ్రామం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడశీ నాకు ఎంత గానో సంతోషం అనిపించింది అని అన్నారు. అలాగే విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని,ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు యువత ముందుకు రావాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో సామాజిక న్యాయం సాధించాలని జై భీమ్ యూత్ కి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు రామంచ రమేష్,అలువాల ప్రశాంత్,మేకల రణధీర్,అలువాల అభినవ్, అలువాల శివ,అలువాల శ్రావణ్ కుమార్, సుమంత్, రక్షిత్, నిరంజన్, రాఘవ ,కార్తీక్, యశ్వంత్, అద్భుతరావు,సాయిదీప్,అనిల్,సతీష్,అవినాష్,అఖిల్, మహేష్, రాజ్కుమార్, ఆదిత్యరాజ్,శ్రీకాంత్,వంశీ,శ్రీకాంత్,పసునూరి దేవేందర్,గ్రామ పెద్దలలు అలువాల రాజకొమురయ్య, అడ్వకేట్ శ్రీనివాస్,కరుణాకర్, శ్రీధర్, బాబు, చిరంజీవి, చుక్క ప్రశాంత్,లు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో అంబేద్కర్ జయంతి

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంత పల్లి గ్రామంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోయినిపల్లి మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప సర్పంచ్ గోడిసెల తిరుపతి, మాజీ సర్పంచులు జంగ నవ్య సత్యం, జగిరి శోబన్, ఎంపీటీసీలు వంగపల్లి రాజిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అనుపట్ల తిరుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పర్శ మల్లేశం, నాయిని లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే మండల మాజీ అధ్యక్షులు మల్లారపు చందు, కమలాకర్, చంద్రగిరి ప్రేమ్, బూరుగు ప్రవీణ్‌తో పాటు కులసంఘాల నాయకులు కన్నం రఘుపతి, గుంటుకు మధు, అలువల రాజయ్య, జంగ ఓదెలు, రవి, పర్శ రాములు, రమేశ్, సుదర్శన్, జాగిరి రామస్వామి, రోమాల తిరుపతి, కన్నం లచ్చయ్య, అరేపల్లి దుర్గయ్య, గంగాధర్, మునిందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వర్షకొండలో ఘనంగా భీమ్ జయంతి

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పోనుకంటి చిన్న వెంకట్‌తో పాటు నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు బహుమతులు అందజేసి, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లడ్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల జయ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, బీఎస్పీ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిని పల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, 135వ జయంతిని పురస్కరించుకొని బోయినిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశీల, అంబేద్కర్, చిత్ర పటానికి పూలమాలలు, అర్పించి నివాళులు, ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల పంచాయతి అధికారి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొని అంబేద్కర్, సేవలను స్మరించుకున్నారు.

వేద న్యూస్

బుధవారం ఏప్రిల్ 15, 2026

# మెట్‌పల్లిలో టీవీఏఈ జేఏసీ సమ్మె కొనసాగింపు

- ఏడో రోజు శాంతియుత ర్యాలీ నిర్వహణ
- అంబేద్కర్ జయంతి సందర్భంగా వినతి పత్రం సమర్పణ

**వేద న్యూస్, మెట్‌పల్లి:**



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్‌లో టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఇప్పటి వరకు తమ సమస్యలపై ఎలాంటి నిర్ణయం రాకపోవడంతో అంబేద్కర్ జయంతి సందర్భంగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, రాజ్యాంగానికి అనుగుణంగా ఏపీఎస్ఈబీ నిబంధనలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని మర్యాదపూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ జగిత్యాల జిల్లా కమిటీ, మెట్‌పల్లి డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఇందులేఖ ఎంపిక

- సాఫ్ట్‌బాల్‌లో రైల్వే గేట్ బడి విద్యార్థిని ప్రతిభ
- డిల్లీలో జరిగే పోటీలకు బయలుదేరిన జట్టు

**వేద న్యూస్, వరంగల్:**



వరంగల్ నగరంలోని అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలోని పేరుకవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (రైల్వే గేట్) విద్యార్థిని ఇందులేఖ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. ఫిజికల్ డైరెక్టర్ అంకేశ్వరపు సృజన శిక్షణలో చదువుతున్న ఇందులేఖ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. డిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో జట్టుతో కలిసి ఇందులేఖ బయలుదేరింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ, అంకేశ్వరపు సృజన తక్కువ సమయంలోనే రైల్వే గేట్ పాఠశాలను సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల కేంద్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. అండర్-14 బాలికల విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన ఇందులేఖతో పాటు ఆమెను ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ అంకేశ్వరపు సృజనకు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ తరఫున అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు బయలుదేరిన జట్టుకు వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

- వెబ్‌సైట్‌లో అందుబాటులో హాల్ టికెట్లు

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షను 19 నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు పరీక్ష మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఈ పరీక్ష బోయినపల్లి మోడల్ స్కూల్‌లో జరుగుతుంది. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ elanganams.cgg.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలో 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. సమాధానాలను ఓఎంఆర్ షీట్‌పై గుర్తించాల్సి ఉంటుంది. హాల్ టికెట్‌లో ఇచ్చిన సూచనలను పాటిస్తూ, అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

- కాజీపేటలో జయంతి వేడుకలు ఘనంగా

**వేద న్యూస్, కాజీపేట:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని బీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి పిలుపునిచ్చారు. వీఆర్ ఫ్లెక్సీ ప్రింటింగ్ వ్యవస్థాపకులు విజయ్, రజినీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాంబమూర్తి మాట్లాడుతూ.. నేటి తరం యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం ఉపాధి ఎంచుకున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచి వారి కుటుంబాల అభివృద్ధికి తోడ్పడితేనే అంబేద్కర్ ఆశయాలు సాకారం అవుతాయని పేర్కొన్నారు. అంతకుముందు విద్యానగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు భానుచందర్, శ్రీకాంత్, బీజేపీ నాయకులు కాయిత రాజ్‌కుమార్ యాదవ్, మేకల శ్రావణ్ యాదవ్, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టుల కోసమే పోచారం రాజకీయాలు

- వర్నిలో బీఆర్ఎస్ నేతల విలేకరుల సమావేశం

**వేద న్యూస్, వర్ని:**



పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రస్తుతం ఆ పార్టీ నాయకులపై ఒత్తిళ్లు తీసుకువస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అధికారంలో లేకపోవడంతోనే ఆయన పార్టీ మారారని విమర్శించారు. పదవి వ్యామోహం, కాంట్రాక్టుల పేరుతో లాభాలు పొందడం పోచారం రాజకీయాల లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుండటంతో, దాన్ని తప్పించుకునేందుకు తిరిగి బీఆర్ఎస్‌లోకి రావాలనే ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆయనకు ఇచ్చిన గౌరవాన్ని మర్చిపోయి కాంగ్రెస్‌లో చేరారని, ఆయన కుమారుడికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవిని కూడా బీఆర్ఎస్ ఇచ్చిందని గుర్తు చేశారు. అలాగే తనతో కలిసి పనిచేసిన మండల స్థాయి నాయకులను ఎదగనివ్వలేదని విమర్శించారు. ఆయన రాజకీయాలు పూర్తిగా వ్యక్తిగత వ్యాపారాలు, కాంట్రాక్టుల కోసమేనని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు యలమంచిలి శ్రీనివాస్ రావుతో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు కుక్కర్లు పంపిణీ

- బీఆర్ఎస్ నాయకుడు రవికిరణ్ చేతుల మీదుగా అందజేత
- రుద్రూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**వేద న్యూస్, రుద్రూర్:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కొత్తపల్లి రవికిరణ్ 8 అంగన్వాడి కేంద్రాలకు కుక్కర్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయనను అంగన్వాడీ టీచర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్లు, బీఆర్ఎస్ నాయకులు దొర్ సాయిలు, శేఖర్, కన్నె ప్రవీణ్, నరేందర్, ప్రవీణ్, అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**వేద న్యూస్, రుద్రూర్:**



రుద్రూర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శివ ప్రసాద్, వినోద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఎముల గజేందర్, వడ్ల సాయినాథ్, బీజేవైఎం నాయకుడు ఆశనాల గణేష్, ఓబీసీ మోర్చా నాయకుడు సతీష్ పవార్, కటిక రామరాజు, పార్వతి మురళి, చిదుర మైపాల్, ధర్మారం వెంకటేష్, వంజరి శ్రీనివాస్, తెల్ల రవి, హరిరాము, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- రుద్రూర్‌లో లబ్ధిదారులకు అందజేత

**వేద న్యూస్, రుద్రూర్:**



బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రుద్రూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. అలీ ఖాన్‌కు రూ. 49,500, అమన్ హుస్సేన్‌కు రూ. 20వేలు, పార్వతి మల్లయ్యకు రూ. 50వేలు, బైండ్ల పద్మకు రూ. 50వేలు, కాసుల పర్వవ్వకు రూ. 13వేలు, నాగం గోదావరికి రూ. 17వేలు మొత్తంగా రూ. 1,99,500 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పార్వతి ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పత్తి రాము, సీనియర్ నాయకుడు అక్కపల్లి నాగేందర్, వార్డు సభ్యుడు ఇమ్రాన్, నాయకులు నర్సయ్య, ఖాజా, పత్తి నవీన్, ఈర్వ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీలో అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. వారం రోజుల పాటు జిల్లాలోని పాఠశాలలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, పరిశ్రమల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలు ఆర్పడం, భవనాల నుంచి సురక్షితంగా బయటపడే విధానాలపై ప్రజలకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

వేద న్యూస్
బుధవారం ఏప్రిల్ 15, 2026

## హన్మకొండ జిల్లా టీఎస్జేయూ అధ్యక్షుడిగా చంద్రశేఖర్



**వేద న్యూస్, హన్మకొండ:**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా గణపనేని చంద్రశేఖర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నారాగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ సంయుక్తంగా ప్రకటించారు. చంద్రశేఖర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధ్యక్షుడు గణపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని, జిల్లాలో ఉన్న మీడియా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. యూనియన్ ను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు. తన మీద నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దొరి హరికృష్ణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా చంద్రశేఖర్ నియామకం కావడం పై పలువురు జర్నలిస్టులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మిషన్ భగీరథలో మురికి నీరు సరఫరా

- కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు
- ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆగ్రహం



**వేద న్యూస్, కోనరావుపేట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు మురికిగా రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుద్ధమైన నీరు అందాల్సిన చోట కలుషిత నీరు రావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మురికిగా, దుర్వాసనతో నీరు రావడంతో తాగడానికి మాత్రమే కాకుండా రోజువారీ అవసరాలకు కూడా వినియోగించలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీటి కొరతతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలు ప్రత్యామ్నాయ వనరులపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ల లోపాలను సరిచేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13వ జయంతి వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13వ జయంతి వేడుకలు కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు. కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు జక్కుల రాజు, ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి,మాజీ కార్పొరేటర్ నాగపురి సంజయ్ కల్పన,భవన్ కమిటీ అధ్యక్షులు తరాల రాజమణి,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్, మాజీ భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం, కడారి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా పూల మాలలు సమర్పించి డీజే ర్యాలీతో కరీమాబాద్ పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ సుభాష్ వద్దకు చేరుకొని.. డీజే తో బైక్ ర్యాలీగా హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ వద్దకు ర్యాలీగా బయలుదేరి అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ర్యాలీలో సుమారు ఒక 3 వందల మంది యువత పెద్దలు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమంలో నీలం శ్యామ్, రామిల్ల దేవేందర్,మగ్గిడి సుధాకర్, ఒంటెల సురేష్, తరాల సారయ్య, నీలం రాజు, బొమ్మల గౌతం, నీలం దామోదర్, నరేందర్, రఘు, వినోద్, కళావతి, నాగమణి, నవనీత, రేణుక, సుజాత, తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

- అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

**వేద న్యూస్, కోనరావుపేట:**



కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో నిరు పేద రైతు తన జీవనాధారాన్ని కోల్పోయి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామానికి చెందిన గంగారం నాగ రాజు అనే రైతు మంగళవారం ఉదయం తన ఆవును మేత కోసం గ్రామ శివార్లలోని పొలంలో కట్టేశాడు. ఆవు గడ్డి మేస్తున్న సమయంలో అక్కడ ముందే తెగిపడి ఉన్న విద్యుత్ తీగలను తాకడంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు రైతుకు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న నాగరాజు తన ఆవును కోల్పోయి కన్నీరుమున్నీరయ్యాడు. అనంతరం పశువైద్యాధికారులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఉప సర్పంచ్ గంగారం సంపత్ మాట్లాడుతూ మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, రోజుకు 8 లీటర్ల పాలు ఇస్తూ ఆ కుటుంబానికి ఆదారంగా ఉండేదని తెలిపారు. విద్యుత్ తీగలు తెగిపడి ఉన్నా పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపించారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిరిసిల్ల డిపోలో ఆర్టీసీ జేఏసీ ఏర్పాటు



- డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు హెచ్చరిక
- కార్మికుల అత్యవసర సమావేశం

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

టీజీఎస్ ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సిరిసిల్ల డిపో ఉద్యోగులు అత్యవసరంగా సమావేశమై నూతన జేఏసీ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్ర జేఏసీ ఆదేశిస్తే ఎప్పుడైనా సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కార్మికులు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే 2021, 2025 వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సమ్మెకు వెనుకా డబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది కార్మికులు పాల్గొన్నారు. జేఏసీ చైర్మన్‌గా బాణయ్య, వైస్ చైర్మన్లుగా జెఎస్ఎన్ రావు, శ్రీనివాస్, కన్వీనర్లుగా రాజేందర్, ముత్యం, రాంచంద్రం, తిరుపతి ఎంపికయ్యారు. మహిళా కన్వీనర్లుగా కవిత, సునీత, సుమలత బాధ్యతలు స్వీకరించారు. ఈ కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జీపీ సింగ్, జిల్లా కార్యదర్శి పాపారావు, సహాయ కార్యదర్శి రామ్ రెడ్డి నాయక్, ఎంపీ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సభ్యులు కె. నర్సింలు, బి. కేపతి, జి. మల్లేశం, రఘు, శేఖర్ రావు, లక్ష్మణ్, టీవీసీ రావు, ప్రకాష్, సంతోష్, రవి, జావిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు బీఆర్ఎస్ హయంలో పెద్దపీట

- క్రీడాకారులకు జెర్సీల పంపిణీ
- మండల అధ్యక్షుడు ఎల్లయ్య



**వేద న్యూస్, చందుర్తి:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం పెరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య తెలిపారు. కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నీ భాగంగా మంగళవారం మండలంలోని పది జట్ల క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. దీంతో పేద, నిరుపేద క్రీడాకారులకు సాధనకు మంచి అవకాశాలు లభించాయని తెలిపారు. చెల్మెడ లక్ష్మీనరసింహారావు నేతృత్వంలో మండలంలో విస్తృతంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు జెర్సీలు అందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక మల్లీశ్వరి అంజిబాబు, కొక్కుల నరేష్, దప్పుల అశోక్, పోతరాజు నాగేష్, దుమ్మా ఆనంద్, చిలుక పెంటయ్య, ఎండి సమీర్, గొప్ప వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బాబా సాహెబ్ జయంతి

- పలు గ్రామాల్లో నివాళులు.. అన్నదాన కార్యక్రమాలు



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలు, కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బోయినిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ నల్లమోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, ఎంపీడీవో జయశీల, ఎస్ఐ రమాకాంత్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కత్తెరపాక రవీందర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కూడా వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరివాడని, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని నాయకులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోహన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమాకాంత్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, కత్తెరపాక కొండయ్య, గుంటి శంకర్, బోయిని రాజు, కన్నం సాగర్, బొడ్డు తిరుపతి, అక్కనపల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

- జిల్లా పోలీస్ కార్యాలయంలో నివాళులు
- ఎస్పీ మహేష్ బి.గితే సందేశం



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డా. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, ఆయన గొప్ప న్యాయవాది, మానవతావాది, సామాజిక సంస్కర్తగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశారని కొనియాడారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తల్లిదండ్రులు పిల్లలను విద్య వైపు ప్రోత్సహించాలని సూచించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 'ఎర్రివే అలివేలు' కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాల పాటన ద్వారా ప్రమాదాలను తగ్గించడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐ నటేష్, ఆర్ఐలు మధుకర్, రమేష్, ఎస్ఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు బుత్కూర్‌లో అంబేద్కర్ జయంతి



**వేద న్యూస్, గంగాధర:**

గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనలు కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసినవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

వేద న్యూస్

బుధవారం ఏప్రిల్ 15, 2026

# ఇంటర్ టాపర్లకు సన్మానం

- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం
- విద్యార్థులను అభినందించిన నాయకులు

**వేద న్యూస్, చొప్పదండి:**



చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి, అను మల్ల సత్యం ఆధ్వర్యంలో ఇంటర్మీడియేట్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు పద్మశాలి కులానికి మంచి పేరు తీసుకువచ్చారని అభినందించారు. భవిష్యత్తులో కూడా అన్ని రంగాల్లో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, గౌరవ అధ్యక్షుడు దండె రాజయ్య, సబ్ కమిటీ చైర్మన్ ఎన్నం మునిందర్, ఉపాధ్యక్షులు కొక్కుల కనుకయ్య, వెంకటేశం, జాయింట్ సెక్రటరీ దూస రాము, కార్యవర్గ సభ్యులు మహేశుని మల్లేశం, దండె కృష్ణ, జక్కని మల్లేశం, మంచికట్ల మల్లేశం, లక్ష్మిరాజం, విఠల్, లక్ష్మీనర్సయ్య, శంకరయ్య, శ్రీనివాస్, ప్రసాద్, కృష్ణహరి, వల్లాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ నాయకత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా గౌరవించలేదని విమర్శించారు. బీజేపీ మాత్రం అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో అమలు చేస్తూ దళితుల సాధికారత కోసం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్ పోసుకుని మహిళ ఆత్మహత్యాయత్నం

- ఆసుపత్రికి తరలింపు
- రామడుగులో విషాద ఘటన



**వేద న్యూస్, రామడుగు:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెదిర వైన్ షాపు సమీపంలో మంగళవారం ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. కరీంనగర్‌కు చెందిన కాసిన గొట్టు భారతి తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. సమాచారం అందుకున్న మండల ఎస్సై రాజు సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో గాయపడిన మహిళను వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. స్ట్రెచర్‌పై ఉన్న మహిళను స్వయంగా ఆసుపత్రిలోపలికి తీసుకెళ్లడం ద్వారా ఎస్సై మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆదర్శప్రాయుడు అంబేద్కర్

- టీఎన్జీవోస్ ఖమ్మం అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ రావు
- జిజ్జులరావుపేటలో విగ్రహావిష్కరణ



**వేద న్యూస్, ఖమ్మం:**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. కూసుమంచి మండలం జిజ్జులరావుపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహనీయుడని కొనియాడారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులు, యువజన నాయకుడు కొరిపల్లి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ దాట్ల సతీష్‌లను అభినందించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి జెడ్ జయపాల్ మాట్లాడుతూ విగ్రహాన్ని సంరక్షించాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని సూచించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చదువు, సమీకరణ, పోరాటం లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కె దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు బిట్టా ప్రవీణ్ కుమార్, నగర కోశాధికారి కొప్పుల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

- చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ రామన్నపేటలో డా. ఎ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, బి.పి. మండల్ వర్ధంతి సందర్భంగా కూడా ఘనంగా నివాళులు అర్పించారు. మేనేజింగ్ ట్రస్టీ డా. ఎ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు అమూల్యమని అన్నారు. జ్యోతిరావు పూలే విద్యకు ప్రాధాన్యతనిచ్చి సమానత్వాన్ని బోధించారని, బి.పి. మండల్ కూడా అదే స్ఫూర్తితో పనిచేశారని తెలిపారు. మహనీయుల జయంతులు, వర్ధంతులను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో విధిగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు శైలజ, రామ శ్రీనివాస్, తాటిపెల్లి ప్రకాష్, మోహన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు
- సర్పంచ్ ఉమారవిపాల్ పాల్గొన్నారు

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రైతు వేదిక సమీపంలోని అంబేద్కర్ స్థలంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే అంబేద్కర్ భవన నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డీజే చప్పుళ్లతో అంబేద్కర్ పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి మొగ్గం సుమన్, సహాయ కార్యదర్శి పెంబర్తి భరత్, ఉపాధ్యక్షులు మారపల్లి సుధాకర్, గౌరవ సభ్యులు అంకేశ్వరపు ఐలయ్య, అరికిల్ల దేవయ్య, రేణుకుంట్ల సదయ్య, కొమ్ముల సతీష్, దైనంపెల్లి సుమన్, మామిడిపెల్లి సాంబయ్య, మారపల్లి మోహన్, నందం, కరుణ్ బాబు, గడిపే విజయ్, ప్రతాప్, ప్రసాద్, ప్రభాకర్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జులైవాడ జంక్షన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేద న్యూస్, సుబేదారి:**



గ్రేటర్ వరంగల్ 50వ డివిజన్ జులైవాడ జంక్షన్ వద్ద బిఆర్ఎస్ నాయకులు అంకెం లక్ష్మణ్ ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అసమానతమానతలపై అక్షర యుద్ధం చేసిన మహనీయుడి జయంతి దేశ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణంలో జరుగుతుందని, పార్టీలకతీతంగా, నాయకులందరూ కొలిచే నాయకుడిగా అంబేద్కర్ విరాజిల్లుతున్నది గుర్తు చేశారు. అలాగే కార్యక్రమం నిర్వాహకులు బీఆర్ఎస్ యువ నాయకులు అంకం లక్ష్మణ్, కృష్ణమూర్తి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కిషన్, డివిజన్ ప్రముఖులు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ సీనియర్ నాయకులు వీపీ రెడ్డి, కృష్ణమూర్తి, మహేందర్ రెడ్డి, గుండెకానీ మహేందర్, మాతంగి రమేష్, గునికంటి చందర్, బిక్షపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నాగరాజు

- సంజీవరెడ్డి భవన్‌లో నియామక పత్రం అందజేత

**వేద న్యూస్, ఖమ్మం:**



జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధికార ప్రతినిధిగా బచ్చలకూరి నాగరాజు నియమితులయ్యారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లోక్‌సభ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు మలోత్ రాందాస్ నాయక్, మట్ట రాగామయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. నియామకంపై నాగరాజు హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

- పొట్టి శ్రీరాములు సెంటర్‌లో వేడుకలు

**వేద న్యూస్, ఖమ్మం:**



నేలకొండపల్లి మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మాజీ జిల్లా కార్యదర్శి సూరేపల్లి మనోహర్, మండల ఇంచార్జి ఉడుం నర్సింహారావు, పైనంపల్లి గ్రామ అధ్యక్షుడు కుక్కల కనకరావు, సీపీఎం నాయకులు ఊటుకూరి రామారావు, రామిరెడ్డి, పగిడి కత్తుల నాగేశ్వరరావు, గూడవర్తి నాగేశ్వరరావు, చంద్రయ్య, కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి

- కాలనీల్లో బాబా సాహెబ్ విగ్రహాలకు నివాళి

**వేద న్యూస్, రుద్రూర్:**



రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎన్‌సీ కాలనీ, అంబేద్కర్ కాలనీల్లోని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్, సెక్రటరీ ప్రేమ్ దాస్, ఎస్సీ సంఘం అధ్యక్షుడు పోతురాజు లింగం, శివశంకర్, ఉప సర్పంచ్ నిసార్, వార్డు సభ్యులు సాగరిక, గొర్ల కృష్ణ, వెంకటేశ్వర్లు, పోశెట్టి, వడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

బుధవారం ఏప్రిల్ 15, 2026

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని 40వ డివిజన్ అధ్యక్షులు మీర్జా అత్తర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ లో పలు జంక్షన్ల వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు మీర్జా అత్తర్ పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు, మహిళా సాధికారతకు మరియు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలంగాణలోని మన ఇందిరమ్మ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతోంది. సామాజిక న్యాయమే లక్ష్యంగా దేశంలోనే తొలిసారిగా మనం చేపట్టిన కుల గణన ద్వారా వనరులు మరియు అవకాశాలను జనాభా ప్రాతిపదికన అందరికీ సమానంగా పంపిణీ చేసేందుకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణలో మరియు మానవ హక్కుల సాధనలో మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కోదాటి అనిల్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేలు సంపత్, గడ్డం యుగంధర్ గౌడ్,దాసి రాందేవ్, దాసరి సుధాకర్,వాగిలి శెట్టి అనిల్ కుమార్, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోయిన్,పాల కుమారస్వామి,తోట సతీష్, తోటరాజు, హసన్, సత్యనారాయణ, ఎరుకల అశోక్, తౌటమ్ మహేష్, రాముల అయ్యప్ప ప్రశాంత్ మరియు బూత్ ఇన్చార్జులు, కొండ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



- మీర్జా అత్తర్

# జయంతి వేడుకల్లో ఉద్రిక్తత

- జెండాలపై వాగ్వాదం, తోపులాట
- పోలీసుల జోక్యం.. అదుపులోకి పలువురు

**వేద న్యూస్, కరీంనగర్:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించేందుకు ఏబీవీపీ కార్యకర్తలు సంఘం జెండాలతో రావడాన్ని దళిత, అంబేద్కర్ వాద, బీసీ సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మహనీయుని జయంతి వేడుకలకు జెండాలతో రావడంపై ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగి, తోపులాటకు దారి తీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కొంతమంది ఏబీవీపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనతో కొంతసేపు ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగాల్సిన సమయంలో ఇలాంటి పరిణామాలు అనవసరమని అభిప్రాయపడ్డారు.

# రుద్రూర్ మండలంలో అంబేద్కర్ జయంతి

**వేద న్యూస్, రుద్రూర్:**




రుద్రూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్, రాజీవ్ నగర్ కాలనీల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూరు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు సమాజ సమానత్వానికి, సామాజిక న్యాయానికి మార్గదర్శకాలని నాయకులు పేర్కొన్నారు. 'అర్థ్ ఆఫ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఎస్సై సాయన్న రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయన్న, ఇందూరు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రవికిరణ్, కన్నె ప్రవీణ్, శేఖర్, నరేందర్, ప్రవీణ్, దళిత సంఘాల నాయకుడు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఫౌండేషన్ వార్షికోత్సవం

- విద్యార్థులకు పురస్కారాలు
- ఎంపీ కడియం కావ్య హాజరు

**వేద న్యూస్, వరంగల్:**



వరంగల్ లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై 10వ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులు, సామాజిక సేవకులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని, మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి కీలకమని అన్నారు. బాలికలు విద్యతో పాటు స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలను దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్య ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**వేద న్యూస్, మహబూబ్‌నగర్:**

డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీలో అంబేద్కర్ యువజన సంఘం, యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీఐ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని, ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. గర్భిణీలు, థలసేమియా, డయాలసిస్ రోగులకు రక్తం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువశక్తి ఫౌండేషన్ సభ్యుడు మంద ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను జనంపల్లి ఇజ్రాయెల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్, యువశక్తి ఫౌండేషన్ సభ్యులు, వనపర్తి జిల్లా ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్స్, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ అందరివాడు

- శంకరపట్నంలో జయంతి వేడుకలు ఘనంగా

**వేద న్యూస్, శంకరపట్నం:**



శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికే పరిమితం కాకుండా అందరివాడని, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో సమాన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎస్సై శేఖర్ రెడ్డి, సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంసద్ ఖేల్ మహోత్సవం ప్రారంభం

- చిన్న చింతకుంటలో క్రీడా వేడుకలు

**వేద న్యూస్, చిన్న చింతకుంట:**

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవాన్ని చిన్న చింతకుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల నిలయం ఆవరణంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. తాసిల్దార్ ఎల్లన్న, ఎంఈఓ మురళీకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్, సీనియర్ నాయకులు నరేందర్ జీ, డా. వెంకటేశ్వర రెడ్డి సంయుక్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎల్లన్న మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి రోజున క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఆటల్లో గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించాలని, క్రీడలు గ్రామాల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేవైఎం సభ్యులు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# భూత్పూర్‌లో రక్తదాన శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**వేద న్యూస్, భూత్పూర్:**



అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భూత్పూర్ మున్సిపాలిటీలో అంబేద్కర్ యువజన సంఘం, యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానమని, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. గర్భిణీలు, డయాలసిస్, థలసేమియా, క్యాన్సర్, డెంగ్యూ బాధితులకు రక్తం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శిబిరంలో 30 యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు అందజేశారు. రక్తదానంలో పాల్గొన్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్-అవేక్' కార్యక్రమంలో భాగంగా హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, కేతిరెడ్డి, మహేందర్, పరుశురాం, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, రెడ్ క్రాస్ సిబ్బంది, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- అమిస్తాపూర్‌లో పార్క్ ప్రారంభం

**వేద న్యూస్, దేవరకద్ర/భూత్పూర్:**

భూత్పూర్ మండల పరిధిలోని అమిస్తాపూర్ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతోత్సవాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రూ.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ పార్క్‌ను ప్రారంభించారు. అనంతరం భూత్పూర్ పట్టణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. తదనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి సభలో మాట్లాడిన ఎమ్మెల్యే, అంబేద్కర్ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వంటి నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరచింతలో ఘనంగా అంబేద్కర్ జయంతి

## – దళిత సేన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

**వేద న్యూస్, దేవరకద్ర/అమరచింత:**

అమరచింత మండల పరిధిలోని నందిమల్ల క్యాంప్ కాలనీలో దళిత సేన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందిమల్ల సర్పంచ్ రాజేందర్ రెడ్డి, కృష్ణంపల్లి సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనాన్ని ప్రత్యక్షంగా అనుభవించి సమానత్వం కోసం భారత రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. సమాజంలో వివక్షను నిర్మూలించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి సంగేపాగు దాసు, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, న్యాయవాది అబ్రహం, మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్, సంఘం నాయకులు ఎస్ఎస్ జాన్, యువరాజు, కృపాదానం, సవరన్న, తిప్పన్న, డేవిడ్, రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై 15 రోజుల పసికందు..

**వేద న్యూస్ హైదరాబాద్ :** హైదరాబాద్‌లో హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. ఖైరతాబాద్–లక్డీకపూల్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు పట్టాలపై 15 రోజుల పసికందును వదిలేసి వెళ్లారు. అయితే ఇది గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.రైల్వే సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. పసికందును చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఆడపిల్ల పుట్టిందనే కారణంతోనే వదిలి వెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# మహనీయుడు అంబేద్కర్

- టేకుర్తి ఉపసర్పంచ్ ప్రవీణ్ కన్నూరి
- ఆయన ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు






**వేద న్యూస్, ఇల్లందకుంట:**

ఇల్లందకుంట మండల పరిధిలోని టేకుర్తి గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ కన్నూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ బస్టాండ్ ఆవరణలో గ్రామస్తుల సమక్షంలో 20 కేజీల కేక్ కట్ చేసి ఘనంగా సెలబ్రేషన్స్ చేశారు. 'జై భీమ్' అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యువనేత, ఉప సర్పంచ్ కన్నూరి ప్రవీణ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, అందరివాడు, హక్కుల ప్రదాత అంబేద్కర్ అని చెప్పారు. భారత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడంలో రాజ్యాంగ పరిషత సభ్యులతో కలిసి డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా అంబేద్కర్ అందించిన సేవలు అసమాన్యమైనవని పేర్కొన్నారు. విద్య, వైద్యం అందరికీ అందేలా కృషి చేశారని, గొప్ప విద్యావేత్త, మేధావి అంబేద్కర్ అని వెల్లడించారు. అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన ధీశాలి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ అంకితం కావాలన్నారు. అనంతరం గ్రామంలో యువకులు బైక్‌లపై అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీగా వెళ్లి.. 'జై భీమ్' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టేకుర్తి గ్రామ ఉప సర్పంచ్ కన్నూరి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ అయిలయ్య, కన్నూరి కుమార్, మోతే మహేందర్, కన్నూరి సురేశ్, మొగిలి, కిషన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్ చరణ్ రాయల్ లుక్ వైరల్






**వేద న్యూస్ డెస్క్:**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు. ప్రముఖ మ్యాగజైన్ ఏప్రిల్ సంచిక కవర్ కోసం హాం కాంగ్‌లోని విక్టోరియా హార్బర్ వద్ద నిర్వహించిన ప్రత్యేక ఫోటోషూట్‌లో పాల్గొన్న ఆయన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతు న్నాయి. ఈ ఫోటోషూట్‌లో రామ్ చరణ్ తెలుపు దుస్తుల్లో అత్యంత క్లాసీగా, రాజసంగా కనిపిస్తూ అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఓడపై నిలబడి హాంకాంగ్ నగర దృశ్యాల మధ్య తీసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే గోధుమ రంగు దుస్తుల్లో ఉన్న మరికొన్ని స్టైలిష్ ఫొటోలు కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోషూట్ ద్వారా రామ్ చరణ్ అంతర్జాతీయ స్థాయిలో తన ప్రత్యేక గుర్తింపును మరింత బలపరచుకున్నాడని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హాంకాంగ్ నగర స్కైలైన్ నేపథ్యంలో తీసిన ఈ చిత్రాలు మ్యాగజైన్ కవర్ పేజీకి ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో రామ్ చరణ్‌కు సంబంధించిన హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతూ, అభిమానులు ఆయన స్టైల్‌ను ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. సినిమా విజయాలతో పాటు తన వ్యక్తిత్వం, స్టైల్‌తో కూడా రామ్ చరణ్ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నాడు.

# 'డ్రాగన్'లో ఆలియా?



**వేద న్యూస్ డెస్క్:**

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రంపై రోజురోజుకు అంచనాలు పెరుగుతు న్నాయి. ప్రస్తుతం 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ కీలక పాత్రలో నటించనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో దర్శకుడు రాజమౌళి తెరకె క్కించిన చిత్రంలో ఎన్టీఆర్, ఆలియా కలిసి నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఈ జంట మరోసారి తెరపై కనిపించే అవకాశముందన్న వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే శక్తివంతమైన పాత్రలో కనిపించనుందని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతోంది. ఆలియా కూడా జాయిన్ అయితే సినిమాలో ఇద్దరు కథానాయి కలు ఉండే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆలియాను సంప్రదించగా, ఆమె సానుకూలంగా స్పందించినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా యుద్ధకళల్లో శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. భారీ యాక్షన్ సన్నివేశాలతో ఈ చిత్రం రూపొందనుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. మొత్తానికి స్టార్ కాస్టింగ్, భారీ బడ్జెట్, ప్రశాంత్ నీల్ శైలి కలిసి ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. విడుదలకు ముందే ఇంత హైప్ రావడం సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది.

# 'టాక్సిక్' విడుదలపై క్లారిటీ




**వేద న్యూస్ డెస్క్:**

కన్నడ స్టార్ హీరో యశ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'టాక్సిక్' విడుదలపై వస్తున్న పుకార్లకు చిత్ర బృందం ముగింపు పలికింది. ఈ సినిమా వాయిదా పడిందన్న వార్తలు పూర్తిగా అసత్యమని, ముందుగా నిర్ణయించిన తేదీకే విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. చిత్ర బృందం తెలిపిన వివరాల ప్రకారం, ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తొలుత ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయాలని భావించినప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా వాయిదా వేసినట్లు సమాచారం. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం సాగుతున్నాయని మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. 1940 నుండి 1970 మధ్యకాలంలో గోవా నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. ఇక ఈ చిత్రంలో ప్రముఖ నటీమణులు నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం యశ్ అమెరికాలో జరుగుతున్న ప్రముఖ సినీ వేడుకలో పాల్గొంటూ చిత్ర ప్రమోషన్లను ప్రారంభించారు. ఈ సినిమాను పాన్–ఇండియా స్థాయిలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మొత్తానికి 'టాక్సిక్'పై వస్తున్న వాయిదా వార్తలకు చెక్ పడగా, అనుకున్న తేదీకే విడుదల అవుతుందని స్పష్టత రావడంతో అభిమానుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# సమంత '8 అడుగుల ఉదయం రహస్యం'



**వేద న్యూస్ డెస్క్:**

ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు తన ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి మరోసారి ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకున్నారు. ఆమె పాటించే '8 అడుగుల శక్తివంతమైన ఉదయం విధానం' ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపించే వారిలో చర్చనీయాంశంగా మారింది. రోజును ఎలా ప్రారంభిస్తే ఆ రోజు మొత్తం శక్తివంతంగా, ఉత్సాహంగా గడుస్తుందనే అంశంపై సమంత ప్రత్యేక దృష్టి పెట్టడం విశేషం. నేటి వేగవంతమైన జీవితంలో చాలా మంది నిద్రలేవగానే మొబైల్ ఫోన్‌కు అతుక్కుపోతుంటారు. మెసేజ్‌లు, సోషల్ మీడియా నోటిఫికేషన్‌లు చూసే అలవాటు రోజు ప్రారంభానికే ఒత్తిడిని తెస్తుందని సమంత హెచ్చరిస్తున్నారు. అందుకే నిద్రలేచిన వెంటనే కనీసం ఒక గంటపాటు మొబైల్‌కు దూరంగా ఉండాలని ఆమె సూచిస్తున్నారు. ఈ సమయంలో మనసును ప్రశాంతంగా ఉంచే పనులు చేయడం చాలా అవసరమని చెబుతున్నారు. కొన్ని నిమిషాలు కళ్లను మూసుకుని శ్వాసపై దృష్టి పెట్టడం, చిన్నపాటి ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత పెరుగుతుందని ఆమె వివరించారు. ఇక ఉదయం సూర్యకాంతి కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని సమంత చెబుతున్నారు. తెల్లవారుజామున కొద్దిసేపు సూర్యరశ్మిలో గడపడం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్–డి లభించడమే కాకుండా, హార్మోన్ సమతుల్యత కూడా మెరుగుపడుతుందని ఆమె అభిప్రాయపడుతున్నారు. ఈ అలవాటు మన మూడ్‌ను మెరుగుపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. తన రోజును ఆరోగ్యకరమైన పానీయంతో ప్రారంభించడం సమంతకు అలవాటు. గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, పసుపు, కొద్దిగా ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుందని ఆమె చెబుతున్నారు. ఈ మిశ్రమం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుందని కూడా పేర్కొన్నారు. తర్వాత సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండటమే కాకుండా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుందని చెప్పారు. ఉదయం వ్యాయామానికి కూడా ఆమె పెద్దపీట వేస్తారు. సాధ్యమైనంత వరకు ఉదయం 11 గంటల లోపు వర్కౌట్ పూర్తి చేయాలని సూచిస్తున్నారు. వ్యాయామం చేయడం వల్ల మెటబాలిజం వేగంగా పనిచేయడమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుందని ఆమె చెబుతున్నారు. యోగా, స్ట్రెచింగ్, కార్డియో వంటి వ్యాయామాలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా, రోజు చేయాల్సిన పనులను ముందుగానే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవడం కూడా ఆమె ఉదయం రొటీన్‌లో కీలక భాగం. టు–డూ లిస్ట్ రాయడం ద్వారా పనుల్లో స్పష్టత వస్తుందని, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని ఆమె అభిప్రా యపడుతున్నారు. ఇది ఒత్తిడిని తగ్గించి, పనితీరును మెరుగుపరుస్తుందని నిపుణులు కూడా చెబుతున్నారు. మరొక ముఖ్యమైన విషయం ఉదయం నీళ్లు తాగడం. రాత్రంతా నిద్రపోయిన తర్వాత శరీరానికి నీరు అవసరం అవుతుంది. కాబట్టి ఉదయం లేవగానే తగినంత నీరు తాగడం ద్వారా శరీరంలోని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇది డిటాక్సిఫికేషన్‌కు కూడా సహాయపడుతుంది. మానసిక ఆరోగ్యాన్ని కూడా సమంత ఎంతో ప్రాధాన్యంగా చూస్తారు. ఉదయం సమయంలో సానుకూల ఆలోచనలు, కృతజ్ఞత భావం పెంపొందించుకోవడం ద్వారా మనసు ఉల్లాసంగా మారుతుందని ఆమె చెబుతున్నారు. చిన్న చిన్న విషయాల్లో ఆనందం పొందడం, రోజును సంతోషంగా ప్రారంభించడం చాలా ముఖ్యమని సూచించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం కూడా సమంత సూచించిన ఈ '8 అడుగుల ఉదయం విధానం' శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. కార్టిసాల్ వంటి స్ట్రెస్ హార్మోన్లను నియంత్రించడంలో ఈ అలవాట్లు సహాయపడతాయి. మొత్తానికిడ సమంత రూత్ ప్రభు పాటిస్తున్న ఈ సింపుల్ కానీ ప్రభావవంతమైన ఉదయం రొటీన్‌ను క్రమం తప్పకుండా అనుసరిస్తే ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా, సానుకూలంగా గడపవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073